సాక్షి తిరుపతి

మంగళవారం । 5 । మార్చి । 2024



రేణిగుంటలో పెద్దాయన పండుగ

రేణిగుంటలో సోమవారం దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించారు. - 8లో



ముగిసిన వారోత్సవాలు

శ్రీసిటీలో సోమవారం అంతర్జాతీయ భద్రతా వారోత్సవాలు అట్టహాసంగా ముగిశాయి. - 8లో



మెట్రో నగరాలకు దీటుగా..

దేశంలోని మెట్రో నగరాలకు దీటుగా తిరుపతిని అభివృద్ధి చేస్తామని డెప్యూటీ మేయర్ అభినయ్ స్పష్టం చేశారు. - 8లో

న్యూస్‌రీల్

మహిళా వర్సిటీలో ఎగ్జిబిషన్ ప్రారంభం



ఎగ్జిబిషన్‌ను ప్రారంభిస్తున్న డీన్ ప్రొఫెసర్ అనురాధ

తిరుపతి సిటీ: మహిళా దినోత్సవ వార్షికోత్సవాల్లో భాగంగా స్థానిక మహిళా వర్సిటీలో మహిళా అధ్యయన కేంద్రం ఆధ్వర్యంలో ఎగ్జిబిషన్‌ను డీన్ ప్రొఫెసర్ అనురాధ సోమవారం ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి మహిళా వ్యాపారవేత్తలు చేనేత పట్టువస్త్రాలు, ఆర్టిఫీషియల్ నగలు, ఫుడ్ స్టాల్స్‌ను ఎగ్జిబిషనల్‌లో ఏర్పాటు చేశామన్నారు. విద్యార్థినులకు వ్యాపార రంగంలో అవగాహన కల్పించేందుకు ఎగ్జిబిషన్‌ను నిర్వహించామన్నారు. డాక్టర్ పీ.నీరజ, అధ్యాపకులు పాల్గొన్నారు.

శైవక్షేత్రాలకు ప్రత్యేక సర్వీసులు



చెంగల్‌రెడ్డి, జిల్లా ప్రజారవాణా అధికారి

తిరుపతి అర్బన్: మహాశివ రాత్రి బ్రహ్మోత్సవాల నేపథ్యంలో ఆర్టీసీ ప్రత్యేక సర్వీసులను ఏర్పాటు చేస్తున్నట్టు జిల్లా ప్రజా రవాణా అధికారి చెంగల్‌రెడ్డి తెలిపారు. సోమవారం ఆయన తన చాంబర్‌లో విలేకరులతో మాట్లాడుతూ ఈ నెల 8న మహాశివరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని జిల్లాలోని అన్ని డిపోల నుంచి శైవ క్షేత్రాలకు మొత్తం 436 సర్వీసులు ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. ప్రధానంగా శ్రీకాళహస్తి, తలకోన, కై లాసకోన, సదాశివ కోన, మూలకోన, అవంతి, గుడిమల్లం, పంట్రంగం, యకసిరితిప్ప తదితర ఆలయాలకు ప్రత్యేక సర్వీసులు ఏర్పాటు చేసినట్లు వివరించారు. సాధారణ చార్జీలతోనే సర్వీసులు తిప్పుతామని ఆయన స్పష్టం చేశారు.

ప్రతి అర్జీకి పరిష్కారం



స్పందనలో అర్జీలను పరిశీలిస్తున్న కలెక్టర్ లక్ష్మీశ

తిరుపతి అర్బన్: ప్రతి అర్జీకి పరిష్కారం చూపాలని కలెక్టర్ జీ.లక్ష్మీశ సిబ్బందిని ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన స్పందనకు జిల్లా వ్యాప్తంగా మొత్తం 167 అర్జీలు వచ్చాయి. వీటిని కలెక్టర్‌తోపాటు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు మురళి, భాస్కర్ నాయుడు, చంద్రశేఖర్‌రెడ్డి, దేవేంద్రరెడ్డితో కలిసి కలెక్టర్ స్వీకరించారు. ఇందులో రెవెన్యూ సమస్యలకు చెందిన అర్జీలు మినహా మిగిలిన వాటికి పరిష్కారం చూపించారు.

841 మంది గైర్హాజరు

తిరుపతి ఎడ్యుకేషన్ : ఇంటర్ పబ్లిక్ పరీక్షల్లో భాగంగా సోమవారం ప్రథమ సంవత్సర విద్యార్థులకు తిరుపతి జిల్లాలోని 87 పరీక్షా కేంద్రాల్లో ఇంగ్లిష్–1 పరీక్ష జరిగింది. ఈ పరీక్షకు మొత్తం 33,480 మంది హాజరు కావాల్సి ఉండగా 841 మంది గైర్హాజరైనట్లు ఇంటర్ ఆర్ఐఓ జీవీ.ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం 87 పరీక్షా కేంద్రాల్లో ద్వితీయ సంవత్సర విద్యార్థులకు ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటలకు ఇంగ్లిష్–2 పరీక్ష జరగనుందని ఆయన పేర్కొన్నారు.

నేడు నూతన ఎస్పీ బాధ్యతల స్వీకరణ

తిరుపతి క్రైమ్: తిరుపతి జిల్లా నూతన ఎస్పీ కృష్ణకాంత్ పాటిల్ మంగళవారం ఎస్పీ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించనున్నారు. ఈయన విజయవాడ డీసీపీ లా అండ్ ఆర్డర్‌లో పనిచేస్తూ బదిలీపై వచ్చిన విషయం తెలిసిందే. ఇక్కడ పనిచేస్తున్న మలికా గార్గ్ సీఐడీకి బదిలీ అయ్యారు.

దేవతలారా రండి!



వెండి అంబారిపై ఊరేగుతున్న శివపార్వతులు

- ఆగమోక్తంగా ముక్కంటి ధ్వజారోహణం



పూజలు చేస్తున్న వేదపండితులు



ధ్వజారోహణం అనంతరం హారతి సమర్పిస్తున్న అర్చకులు

శ్రీకాళహస్తి: మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం శ్రీకాళహస్తీశ్వరాలయంలో ధ్వజారోహణ ఘట్టాన్ని ఆగమోక్తంగా నిర్వహించారు. సోమవారం ఉదయం స్వామి, అమ్మవార్ల మూలవర్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మంత్ర జలాలను పురవీధుల్లో సంప్రోక్షణం చేశారు. అనంతరం అలంకార మండపంలో ఉత్సవమూర్తులకు ధూప, దీప నైవేద్యాలు సమర్పించారు. స్వామి, అమ్మవార్ల తొలి ఊరేగింపు ఆలయం నుంచి ప్రారంభించారు. మేళతాళాలు, మంగళ వాయిద్యాలు, వేద మంత్రోచ్చారణల నడుమ పురవిహారం చేశారు.

శాస్త్రోక్తంగా ధ్వజారోహణం

స్వామివారి సన్నిధి ఎదురుగా ఉన్న ధ్వజస్తంభం వద్ద స్వామి, అమ్మవార్ల ఉత్సవమూర్తులు, పరివార దేవలను ఉంచి ధ్వజారోహణ కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించేందుకు సంకల్పం చేశారు. ఇందులో భాగంగా గణపతిపూజ, కలశ ఆవాహన, పుణ్యాహ వచనం, కలశ ఆరాధన, రక్షా బంధనాలను వైభవంగా నిర్వ హించారు. అనంతరం స్వర్ణతాపడ ధ్వజస్తంభానికి దర్భాధారణ చేశారు. అనంతరం భక్తులు సమర్పించిన కొడి చీరలు, దవళ పతాకం, మామిడి ఆకులు ధ్వజస్తంభానికి ఎగురవేసి దేవతలకు ఆహ్వానం పలికారు. ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి, ఆలయ చైర్మన్ అంజూరు శ్రీనివాసులు, ఈఓ ఎస్వీ నాగేశ్వరరావు పాల్గొన్నారు.

అంబారిపై పరమేశ్వరుని వైభవం

సోమవారం రాత్రి వెండి అంబారిపై స్వామి, అమ్మవార్లు ఊరేగుతూ భక్తులను కటాక్షించారు.

శోభాయమానం

పల్లెల్లో ఆధ్యాత్మిక పరిమళాలు

- తుమ్మలగుంట నుంచి శ్రీనివాసమంగాపురానికి ఎమ్మెల్యే చెవిరెడ్డి ఆధ్యాత్మిక పాదయాత్ర
- కల్యాణ వెంకన్నకు పట్టు వస్త్రాల సమర్పణ
- మంగళహారతులు పట్టిన గ్రామస్తులు
- పుష్కరకాలంగా కొనసాగుతున్న సంప్రదాయం
- గోవిందనామ స్మరణతో మార్మోగిన పల్లెలు



గరుడ వాహన సేవలో టీటీడీ చైర్మన్ భూమన కరుణాకరరెడ్డి, జేఈఓ వీరబ్రహ్మం ఇతర అధికారులు



కల్యాణ వెంకన్నకు సారెను తీసుకుని వస్తున్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి దంపతులు

తిరుపతి రూరల్/చంద్రగిరి: భక్తుల గోవింద నామ స్మరణలు.. కళాకారుల చెక్క భజనలు.. కోలాటాలు.. సంప్రదాయ నృత్యాలు.. సంగీత వాయిద్యాలు... వేద మంత్రాల మధ్య ప్రభుత్వ విప్, చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి చేపట్టిన ఆధ్యాత్మిక శోభాయాత్ర వైభవోపేతంగా సాగింది. శ్రీనివాస మంగాపురంలోని శ్రీ కల్యాణ వేంకటేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో ప్రధానమైన గరుడ వాహన సేవకు స్థానిక ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి పట్టు వస్త్రాలు సమర్పించడం ఆనవాయితీగా వస్తోంది. ఇందులో భాగంగా సోమవారం తిరుపతి రూరల్ మండలం, తుమ్మలగుంట శ్రీ కల్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయం నుంచి పట్టువస్త్రాలు, శేష మాలలతో కూడిన సారెను తీసుకుని ఆయన శ్రీనివాసమంగాపురానికి పాదయాత్రగా బయలుదేరారు. భక్తుల గోవింద నామస్మరణల మధ్య సాగిన ఈ ఆధ్యాత్మిక పాదయాత్రకు అపూర్వ స్పందన లభించింది.

దశాబ్దానికి పైగా కొనసాగుతున్న సంప్రదాయం

టీటీడీకి చెందిన స్థానిక ఆలయాల్లో జరిగే వేడుకల్లో సమీపంలోని పల్లెలు, ఆలయాలను భాగస్వామ్యం కావాలని 12 ఏళ్ల క్రితం టీటీడీ పిలుపునిచ్చింది. ఈ నేపథ్యంలో తుమ్మలగుంటలోని శ్రీకల్యాణ వెంకన్న ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త, ప్రభుత్వ విప్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో చంద్రగిరి నియోజకవర్గ పరిధిలోని తిరుచానూరు శ్రీపద్మావతి అమ్మవారు, శ్రీనివాస మంగాపురంలోని శ్రీ కల్యాణ వేంకటేశ్వర స్వామి వారి సన్నిధిలో ప్రతి ఏటా జరిగే బ్రహ్మోత్సవాలకు దశాబ్ద కాలానికి పైగా తుమ్మలగుంట శ్రీకల్యాణ వెంకన్న ఆలయం నుంచి సారె (పట్టు వస్త్రాలు, శేష మాలలు) ఇవ్వడం ఆనవాయితీగా వస్తోంది. సారె తీసుకు వెళ్లే సందర్భంలో తనతో పాటు మార్గమధ్యంలోని పల్లెలను భాగస్వామ్యం చేస్తూవచ్చారు. అందులో భాగంగానే కల్యాణ వెంకన్న బ్రహ్మోత్సవాల సందర్భంగా సోమవారం గరుడసేవను పురస్కరించుకుని సారెను తీసుకుని వచ్చారు. ముందుగా తుమ్మలగుంటలోని శ్రీకల్యాణ వెంకన్న ఆలయంలో ఎమ్మెల్యే చెవిరెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు చేసి పాదయాత్రను ప్రారంభించారు. పేరూరు, వెంకటపతినగర్, చెర్లోపల్లి, పుదిపట్ల, పెరుమాళ్లపల్లి, సీమల్లవరం, కాలూరు పంచాయతీల మీదుగా శ్రీనివాసమంగాపురం వరకు ఈ పాదయాత్ర కొనసాగింది. దారిపొడవునా వేలాది మంది భక్తులు ఈ పాదయాత్రలో పాల్గొన్నారు. గ్రామ పెద్దలు సారె, గజమాలను ఎత్తుకుని పొలిమేరలు దాటే వరకు పాదయాత్రలో భాగస్వామ్యులయ్యారు.

ఆలయంలో ప్రత్యేక దర్శనం

పాదయాత్ర శ్రీనివాసమంగాపురానికి చేరుకోగానే టీటీడీ జేఈఓ వీరబ్రహ్మం ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఎమ్మెల్యే చెవిరెడ్డి దంపతులు తెచ్చిన సారె, గరుడ మాలను జేఈఓ స్వీకరించి, స్వామి వారి తీర్థప్రసాదాలను అందించారు. వేలాది మంది భక్తులకు ఆలయంలో ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు.

భక్తుల సేవలో తరించిన స్థానికులు

ఆధ్యాత్మిక పాదయాత్రలో వెంట నడుస్తున్న వేలాది మంది భక్తుల సేవలో స్థానికులు తరించారు. ప్రతి గ్రామంలోనూ, రోడ్డు వెంట భక్తులకు మజ్జిగ, తాగునీరు, తినుబండరాలు, ప్రసాదం, పండ్లు అందిస్తూ కనిపించారు. పాదయాత్రలో భక్తి గీతాలు ప్రచారం చేస్తూ కదిలే వాహనంలోని శ్రీవారి ప్రతిమకు పూజలు చేయడం ఆకర్షించింది.

ప్రజల్లో భక్తిభావం పెంచడమే లక్ష్యం

ఆధ్యాత్మిక పాదయాత్ర ప్రతి పల్లెకు చేరింది. పల్లెల్లో ఆధ్యాత్మికత, ప్రజల్లో భక్తి భావాన్ని పెంచడానికి ఈ పాదయాత్రను పల్లెపల్లెకి తీసుకుని వెళ్లడం జరిగిందని ఎమ్మెల్యే చెవిరెడ్డి స్పష్టం చేశారు. సారెను ఆయా గ్రామాల పెద్దలు భక్తితో స్వీకరించి తలపై పెట్టుకుని గ్రామ పొలిమేర్లు దాటించడం ఒక అద్భుతమైన ఘట్టమన్నారు. 12 ఏళ్ల క్రితం టీటీడీ ఇచ్చిన పిలుపుమేరకు ఈ సంప్రదాయాన్ని కొనసాగిస్తున్నట్లు వెల్లడించారు. ఆధ్యాత్మిక పాదయాత్రలో భాగస్వామ్యులైన ప్రతి ఒక్కరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు.



శ్రీనివాసమంగాపురంలో సారెను సమర్పిస్తున్న ఎమ్మెల్యే చెవిరెడ్డి దంపతులు



గరుడమాలను మోసుకువస్తున్న తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి

వైభవంగా శోభాయాత్ర



శ్రీనివాసమంగాపురంలో లక్ష్మీహారాన్ని ఊరేగింపుగా తీసుకెళ్తున్న అధికారులు

చంద్రగిరి: లక్ష్మీహారం శోభాయాత్ర వైభవంగా సాగింది. శ్రీకల్యాణ వెంకటేశ్వరస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా గరుడ వాహన సేవ రోజు తిరుమల శ్రీవారి లక్ష్మీహారాన్ని స్వామివారికి అలంకరించడం ఆనవాయితీగా వస్తోంది. ఇందులో భాగంగా తిరుమల శ్రీవారి ఆలయం నుంచి ఆలయ పేష్కర్ శ్రీహరి, లక్ష్మీహారాన్ని తిరుపతి పరిపాలనా భవనానికి తీసుకొచ్చారు. అనంతరం అక్కడి నుంచి ఊరేగింపుగా సోమవారం సాయంత్రం ఆలయం వద్దకు చేరుకుని అధికారులకు అందజేశారు. జేఈఓ వీరబ్రహ్మం మాట్లాడుతూ కల్యాణ వేంకటేశ్వరస్వామి వారికి అత్యంత ప్రీతిపాత్రమైన లక్ష్మీకాసుల హారాన్ని అలంకరించేందుకు ఊరేగింపుగా తీసుకొచ్చినట్టు వెల్లడించారు. అనంతరం రాత్రి లక్ష్మీకాసుల హారాన్ని గరుడసేవలో స్వామివారికి అలంకరించారు.

మాలల ఊరేగింపు



శ్రీగోవిందరాజ స్వామివారి ఆలయం నుంచి ఆండాల్ అమ్మవారి పూలమాలల ఊరేగింపు

చంద్రగిరి: శ్రీకల్యాణ వెంకన్న వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం రాత్రి స్వామి వారు గరుడ వాహనంపై విహరించారు. ఈ సందర్భంగా ఉదయం తిరుపతి గోవిందరాజ స్వామి ఆలయంలోని ఆండాళ్(గోదాదేవి) అమ్మవారి ఆలయం నుంచి స్వామి వారికి ప్రత్యేకంగా తయారు చేయించిన పూలమాలలను సంప్రదాయ బద్ధంగా ఊరేగింపుగా తీసుకువచ్చారు. గోవిందరాజస్వామి ఆలయం వద్ద బయల్దేరిన గోదాదేవి యాత్ర ఎస్వీ గో సంరక్షణశాల, తాటితోపు, పెరుమాళ్లపల్లి మీదుగా శ్రీనివాసమంగాపురానికి చేరింది. పెద్దజీయర్ స్వామి, చిన్న జీయర్ స్వామి, ఆలయ డిప్యూటీ ఈఓలు వరలక్ష్మి, శాంతి పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

వెంకటగిరి రూరల్ : ఆంధ్రప్రదేశ్ గురుకుల సాధారణ పాఠశాల, ఏపీఆర్ఎస్ జూనియర్, డిగ్రీ బాలుర కళాశాలల్లో ప్రవేశం కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు వెంకటగిరి ఏపీఆర్ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్, జిల్లా కో–ఆర్డినేటర్ చౌదరి శారదబాయ్ తెలిపారు. 2024–25 విద్యాసంవత్సరంలో 5వ తరగతిలో ప్రవేశం, 6, 7, 8 తరగతుల్లో మిగిలి ఉన్న సీట్లు భర్తీ, జూనియర్ కళాశాల, డిగ్రీ కళాశాలలో ప్రవేశం కోసం దరఖాస్తుల ప్రక్రియ కొనసాగుతోందని వెల్లడించారు. విద్యార్థులు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు నమోదు చేసుకోవాలని, ఈనెల 25వ తేదీన ప్రవేశ పరీక్షలు ఉంటాయని తెలిపారు. అదేవిధంగా మైనారిటీ గురుకుల పాఠశాలలో 5, 6, 7, 8 తరగతుల్లో ఖాళీల భర్తీ, జూనియర్ కళాశాల (బాలుర విభాగం)లో ప్రవేశం కోసం రాత పరీక్షలు అవసరం లేదని ఆయన పేర్కొన్నారు.

ఆకస్మిక తనిఖీ



పాల సేకరణ కేంద్రాన్ని సందర్శించి కార్యకర్తతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ లక్ష్మీశ

భాకరాపేట : జగనన్న పాల వెల్లువ ద్వారా రైతులుకు గిట్టుబాట ధర లభిస్తోందని కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. ఈ మేరకు ఆయన సోమవారం చిన్నగొట్టిగల్లు, ఎర్రావారిపాళెం మండలాల్లోని జగనన్న పాల వెల్లువ పాలశీతలీకరణ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అలాగే చిన్నగొట్టిగల్లు, ఎర్రావారిపాళెం మండలాల్లోని చెరుకువారిపల్లె, ఎర్రావారిపాళెం పాలసేకరణ కేంద్రాలను తనిఖీ చేసి పాలు సేకరిస్తున్న మహిళలతో మాట్లాడారు. పాల శీతలీకరణ కేంద్రాల వద్ద చేపట్టాల్సిన పనులను సైతం త్వరితగతిన పూర్తిచేయాలని సిబ్బందిని ఆదేశించారు. నాణ్యమైన పాల సేకరణ చేపట్టాలని సూచించారు. డీసీవో శ్రీనివాసులురెడ్డి, ఏరియా రూట్ అధికారి రవిబాబు, ఎంపీడీవో దేవేంద్రబాబు, తహసీల్దార్ నాగరాజ, ఏపీఎం కుమార్‌స్వామి, హరినాథ్, ఎఈ రాజాజీ పాల్గొన్నారు.

మీ ఆప్తుల అంత్యక్రియలు, నిర్యాణం సమాచారం వర్ధంతి, జయంతిల నివాళులు ప్రకటనల కోసం సంప్రదించండి.

మీ ఉన్నతికై శ్రమించిన ఆత్మీయుల జ్ఞాపకాలు, నివాళులు బంధుమిత్రులకు మరియు శ్రేయోభిలాషులకు సమాచారం తెలియజేసే అవకాశం.

సాక్షి దినపత్రికలో అంతిమయాత్ర, శ్రద్ధాంజలి, వర్ధంతి, జ్ఞాపకార్థకూడిక తదితర ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో వున్నారు.

ఈ తరహా ప్రకటనలపై డిస్కౌంట్ కూడా కలదు

SAKSHI

99122 20586, 9951602971

Mail id: tptadvtsakshi@gmail.com



ఉత్తరక్రియలు

ఆదరణ అనుబంధాలకు మారుపేరై ప్రేమానురాగాలను మాకు పంచి, మనవతా విలువలను మాలో పెంచిన అమృత మూర్తి, మా తల్లి గారైన శ్రీమతి కిలివేటి మస్తానమ్మ గారు తేది 21-2-2024న స్వర్గస్తులైనారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ...

స్వర్గీయ శ్రీమతి కిలివేటి మస్తానమ్మ గారు
సర్పంచ్ - కాదలూరు గ్రామం, తడ (మం)
మరణం : 21-02-2024

కుమారుడు - కోడలు
కిలివేటి సంజీవయ్య - సుభాషిణి
శాసన సభ్యులు - సూళ్ళూరుపేట
మరియు కుటుంబ సభ్యులు

ఉత్తరక్రియలు : తేది 6-3-2024 బుధవారం ఉదయం 10.00 గం॥లకు తిరుపతి జిల్లా, తడ (మం), కాదలూరు గ్రామంలోని సృష్టి టౌన్‌షిప్ నందు జరుగును. కావున తెలియజేయడమైనది.

క్లుప్తంగా

7న మహతిలో మహిళా దినోత్సవం

తిరుపతి(అలిపిరి)/తిరుపతి కల్చరల్: టీటీడీ ఆధ్వర్యంలో మార్చి 7వ తేదీ గురువారం తిరుపతిలోని మహతి కళాక్షేత్రంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహించనున్నట్లు టీటీడీ సంక్షేమ విభాగం డెప్యూటీ ఈఓ స్నేహలత తెలిపారు. ఉదయం 10 గంటలకు కార్యక్రమం ప్రారంభమవుతుందని తెలిపారు. టీటీడీలోని రెగ్యులర్, ఔట్ సోర్సింగ్ మహిళా ఉద్యోగులు కార్యక్రమంలో పాల్గొంటారని, ఉద్యోగ విరమణ పొందిన 60 మంది మహిళా ఉద్యోగులకు సన్మానం చేయనున్నట్లు వెల్లడించారు. సోమవారం తిరుపతిలోని ఎస్వీ ఓరియంటల్ కళాశాలలో మహిళా ఉద్యోగులకు వ్యాసరచన, డ్రాయింగ్, క్విజ్ పోటీలు నిర్వహించారు.

కొబ్బరి చెట్టుపై నుంచి పడి వ్యక్తి మృతి


మృతి చెందిన నారాయణరెడ్డి

పాకాల: కొబ్బరి చెట్టు పైనుంచి జారి పడి ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలోని కృష్ణాపురం గ్రామంలో చోటుచేసుకుంది. స్థానికుల కథనం.. గ్రామానికి చెందిన బీ.నారాయణరెడ్డి(66) ఆరేళ్లుగా దామలచెరువులో కొబ్బరి కాయల వ్యాపారం చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. రోజూ దినచర్యలో భాగంగా కృష్ణాపురం గ్రామానికి వెళ్లి ఓ రైతు కొబ్బరి తోటలో కొబ్బరి కాయలు దింపడానికి చెట్టు ఎక్కాడు. ప్రమాదవశాత్తు చెట్టు పైనుంచి కిందకు జారిపడడంతో తలకు బలమైన గాయమైంది. హుటాహుటిన దామలచెరువు పీహెచ్‌సీకి తరలించారు. అప్పటికే అతను మృతి చెందినట్లు డాక్టర్లు నిర్ధారించారు. ఆధార్ కార్డు ప్రకారం మృతుని చిరునామా తిరుపతి జగన్నాథపురం వాసిగా గుర్తించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం చిత్తూరు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. పాకాల పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సాక్షి ఉద్యోగ అవకాశాలు ప్రతి మంగళ, శుక్రవారములలో

రేణిగుంటలో పెద్దాయన పండుగ


రేణిగుంటలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖరరెడ్డి కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి, ఎంపీ గురుమూర్తి, ఎమ్మెల్సీ సిపాయి సుబ్రమణ్యం


వేడుకకు హాజరైన జనం

- అట్టహాసంగా వైఎస్సార్ కాంస్య విగ్రహావిష్కరణ
- పాల్గొన్న ఎంపీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు

రేణిగుంట: రేణిగుంట ప్రజలు దివంగత మహానేత వైఎస్సార్‌ను మరోమారు నెమరువేసుకున్నారు. పెద్ద పండుగలా డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించారు. వైఎస్సార్ సీపీ నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షుడు పేరూరు పురుషోత్తంరెడ్డి సొంత నిధులతో ఇక్కడ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. తిరుపతి ఎంపీ డాక్టర్ మద్దెల గురుమూర్తి, శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి, ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం చేతుల మీదుగా పూలవర్షం మధ్య రేణిగుంట ఫ్లైఓవర్ వంతెన సమీపంలో వైఎస్సార్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. తొలుత యువకులు తమ ద్విచక్ర వాహనాలకు వైఎస్సార్ సీపీ జెండాలను కట్టుకుని చెక్‌పోస్ట్ కూడలి నుంచి పట్టణంలోకి ర్యాలీగా బయల్దేరారు. వారితోపాటు ఓపెన్‌టాప్ వాహనంపై ఎంపీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు ప్రజలకు అభివాదం చేస్తూ వంతెన వద్దకు చేరుకున్నారు. జనసందోహం మధ్య వైఎస్సార్ కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ రేణిగుంటలో


అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న ఎమ్మెల్యే, ఎంపీ, ఎమ్మెల్సీ

దివంగత మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహావిష్కరణ చేసుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు.

బొజ్జల సుధీర్‌రెడ్డిని కలవాలంటే పాస్‌పోర్ట్ కావాలి

నియోజకవర్గంలో టీడీపీ ఇన్‌చార్జి బొజ్జల సుధీర్‌రెడ్డిని కలవాలంటే ప్రజలు పాస్‌పోర్ట్ తీసుకోవాలని, ఆయన దుబాయ్, థాయిలాండ్‌లలో ఉంటాడని ఎమ్మెల్యే ఎద్దేవా చేశారు. 30 ఏళ్లుగా బొజ్జల కుటుంబం శ్రీకాళహస్తి నియోజకవర్గ ప్రజలకు చేయలేని మంచి పనులు తాను ఈ నాలుగన్నరేళ్లలో చేసి చూపానని స్పష్టం చేశారు. బొజ్జల కుటుంబం ఇక్కడ సంపాదించి హైదరాబాద్‌లో ఆస్తులు కూడబెట్టుకున్నారని, తాను బెంగళూరులో సంపాదించి నియోజకవర్గ ప్రజలకు ఖర్చు పెట్టానన్నారు.


వైఎస్సార్‌కు రక్త తిలకం దిద్దుతున్న పేరూరు పురుషోత్తంరెడ్డి

ఎన్నికలకు మూడు నెలల ముందు వచ్చి దొంగనాటకాలు ఆడుతున్నారని, ప్రజలు విజ్ఞతతో ఆలోచించాలన్నారు. 40 ఏళ్ల ఇండస్ట్రీ అని చెప్పుకునే చంద్రబాబు ప్రజలకు ఏం చేశాడని చెప్పడం మానేసి మళ్లీ ఒక్కచాన్స్ అంటూ అడగడం ఆయన దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమన్నారు. ఎంపీ మద్దెల గురుమూర్తి మాట్లాడుతూ పేద ప్రజల గుండెల్లో దివంగత నేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి చెరగని ముద్ర వేసుకున్నారని, ఆయన తనయుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేదల జీవన స్థితిగతుల్లో మార్పులను తీసుకొచ్చారని కొనియాడారు. ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ,, ఫీజ్ రీయింబర్స్‌మెంట్, 108, రైతు రుణ మాఫీ వంటి బృహత్తర కార్యక్రమాలను అమలు చేసిన వైఎస్ రాజశేఖరరెడ్డి కాంస్య విగ్రహావిష్కరణ చేసుకోవడం గొప్ప విషయమన్నారు. ప్రజలకు ముఖ్యమంత్రి జగనన్న నిస్వార్థంగా సేవ చేస్తున్నారని, ఆయనకు మరోసారి అవకాశం ఇస్తే రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రగామిగా నిలుపుతారని ప్రజలకు సూచించారు.

రాజన్నకు రక్త తిలకం

డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డిపై తనకున్న అపారమైన ప్రేమాభిమానంతో పార్టీ యువజన విభాగం నియోజకవర్గ అధ్యక్షుడు పేరూరు పురుషోత్తంరెడ్డి తన సొంత నిధులతో ఇక్కడ విగ్రహాన్ని ఏర్పాటు చేయడమే కాకుండా, వైఎస్సార్ విగ్రహానికి నుదుటున రక్త తిలకం దిద్దారు. దీంతో ఆయన్ను అక్కడున్నవారు కరతాళ ధ్వనులతో ప్రశంసించారు. ఎంపీపీ కలపాటి హరిప్రసాద్‌రెడ్డి, జెడ్పీటీసీ సంధ్యారాణి, మండల పార్టీ అధ్యక్షుడు గంగారి రమేష్, పేరూరు మునిరెడ్డి, పేరూరు పురుషోత్తంరెడ్డి, వైస్ ఎంపీపీ సుజాత, జువ్వల దయాకర్‌రెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షుడు గణేష్‌రెడ్డి, మన్యం శ్రీనివాసులురెడ్డి, నెమళ్ల పార్థసారథి, మల్లం రవిచంద్రారెడ్డి, యోగేశ్వరరెడ్డి, సర్పంచ్ నగేషం, పట్టణ అధ్యక్షుడు ప్రభాకర్, జాన్‌బాబు, రసూల్, ఖదీర్, ఇర్ఫాన్, కృష్ణమూర్తి, మిథున్ తదితరులు పాల్గొన్నారు.

జూన్‌కు రైల్వేలైన్ భూసేకరణ పూర్తి

తిరుపతి అర్బన్: శ్రీకాళహస్తి–నడికుడి రైల్వే లైన్ ఏర్పాటుకు అవసరమైన భూసేకరణ ప్రక్రియను జూన్ చివరికి నాటికి పూర్తి చేస్తామని కలెక్టర్ జీ.లక్ష్మీశ తెలిపారు. సోమవారం రైల్వేతోపాటు జాతీయ రహదారుల నిర్మాణానికి చెందిన భూసేకరణ, పరిహారం పంపిణీ, బడ్జెట్ విడుదలకు సంబంధించిన గవర్నమెంట్ ఆఫ్ ఇండియా పీఎంజీ, న్యూఢిల్లీ నుంచి కేంద్ర అధికారులు వివిధ రాష్ట్రాల కార్యదర్శులు, కలెక్టర్లు, జేసీలతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి రవాణా, రహదారుల భవనాల శాఖ సెక్రటరీ ప్రద్యుమ్న, తిరుపతి కలెక్టరేట్ నుంచి కలెక్టర్ జీ.లక్ష్మీశ హాజరయ్యారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ శ్రీకాళహస్తి–నడికుడి రైల్వే లైన్‌కి సంబంధించిన 182 ఎకరాల డీకేటీ భూములు పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని జూన్ 30వ తేదీనాటికి పూర్తిచేస్తామని స్పష్టం చేశారు.

ముగిసిన భద్రతా వారోత్సవాలు


బహుమతులు అందజేస్తున్న సిబ్బంది

శ్రీసిటీ(సత్యవేడు): శ్రీసిటీలో 53వ జాతీయ భద్రతా వారోత్సవాల ముగింపు సంబరాలు అంబరాన్నంటాయి. సోమవారం సాయంత్రం శ్రీసిటీ ఉద్యోగులు, సిబ్బంది, విద్యార్థులు ముగింపు సంబరాల్లో పాల్గొన్నారు. స్థానిక బిజినెస్ సెంటర్ వద్ద శ్రీసిటీ ప్రెసిడెంట్(ఆపరేషన్స్) సతీష్‌కామత్ భద్రతా జెండాను ఎగురవేసి ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అన్ని స్థాయిలలో భద్రతా నిబంధనలు విధిగా పాటించాలన్నారు. ప్రతి ఒక్కరూ భద్రత విషయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి భద్రత ప్రాముఖ్యతను ప్రస్తావించారు. భద్రతా వారోత్సవాల సందర్భంగా వారం రోజుల పాటు నిర్వహించిన వివిధ పోటీలలో చిన్మయా విద్యాలయ, అకార్డ్ స్కూల్, ఇరుగుళం, మాదనపాళెం జెడ్పీ హైస్కూళ్ల విద్యార్థులు, ఉద్యోగులు చురుగ్గా పాల్గొన్నారు. శ్రీసిటీ వైస్ ప్రెసిడెంట్(ప్రాజెక్ట్స్) శేఖర్, సెక్యూరిటీ హెడ్ రమేష్ విజేతలకు బహుమతులు అందజేశారు. శ్రీసిటీ సేఫ్టీమేనేజర్ కే.నరేంద్రబాబు కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

విద్యుత్‌షాక్‌తో రైతు మృతి

కోట : విద్యుత్ షాక్‌తో ఓ రైతు మృతిచెందిన ఘటన మండలంలోని ఊనుగుంటపాళెం గ్రామ సమీపంలో ఆదివారం రాత్రి చోటు చేసుకుంది. వివరాలు.. ఊనుగుంటపాళెం గ్రామానికి చెందిన సోమయ్య(65) తన పొలంలో వరి కోత కోపిస్తుండగా మిషన్‌కు విద్యుత్ తీగలు తగలాయి. వాటిని తప్పించే క్రమంలో విద్యుత్ షాక్‌కు గురై సోమయ్య అక్కడికక్కడే మృతిచెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కోట ఆస్పత్రికి తరలించారు. కేసు దర్యాప్తులో ఉంది.

WANTED
We are looking for
+ Accountant
+ Billing Staff
+ Sales Staff
+ Cashier
(Apply fresh (or) Experienced Candidates)
We Offer Competitive pay and Beneifts to match your sparkle
Come and Join with us
MADHURI GOLD
3/671, Bazaar Street, Srikalahasthi
✆ 9951338666

శ్రీవారి దర్శనానికి 15 గంటలు

తిరుమల: తిరుమలలో భక్తుల రద్దీ సాధారణంగా ఉంది. క్యూకాంప్లెక్స్‌లో 19 కంపార్ట్‌మెంట్లు నిండాయి. ఆదివారం అర్ధరాత్రి వరకు 76,876 మంది స్వామివారిని దర్శించుకోగా.. 23,424 మంది భక్తులు తలనీలాలు సమర్పించారు. దర్శన టికెట్లు లేని భక్తులకు 15 గంటల్లో దర్శనం లభిస్తోంది.

తిరుమల తిరుపతి దేవస్థానములు, తిరుపతి
తి.తి.దే. రవాణా విభాగము, తిరుపతి
టెండరు ప్రకటన
తి.తి.దే. రవాణా విభాగము నందు వివిధ రకాల A/c వాహనములకు సంబంధించిన A/c నిర్వహణ పనులు చేపట్టుటకు ఒక సం. కాలానికి (01.04.2024 to 31.03.2025) సీలు వేసిన కవర్లలో టెండర్లు ఆహ్వానించబడుచున్నవి. తిరుపతి పరిసర ప్రాంతాల అనగా TTD, A.D.Building నుండి 20 కి.మీ పరిధి లోని A/c రిపేరు సంస్థలవారు అర్హులు. టెండరు షెడ్యూలు GM(T),TTD Transport, K.T.Road,Tirupati కార్యాలయము నందు పనివేళల్లో ఉచితంగా పొందవచ్చును. ఇతర వివరాలకు కార్యాలయము నందు సంప్రదించగలరు. 0877-2264346, 4321, 4234. టెండరు షెడ్యూలు ఇవ్వబడు తేదీలు: 04.03.2024 నుండి 21.03.2024 మ.03.00 గం.ల, టెండరు తెరవబడు తేది: 21.03.2024 మ.04.00 గం.ల.
Roc No: PR4/13964/Adv.No.391/PRO/2024, Dt: 02.03.2024 కార్యనిర్వహణాధికారి

వైఎస్సార్‌సీపీలోకి భారీగా వలసలు

గూడూరు రూరల్ : సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపడుతున్న సంక్షేమ పాలన చూసి ఎంతో మంది వైఎస్సార్‌సీపీలో చేరేందుకు సిద్ధమవుతున్నారని ఎమ్మెల్సీ, గూడూరు నియోజకవర్గ సమన్వయకర్త మేరిగ మురళీధర్ తెలిపారు. పట్టణంలోని సనత్‌నగర్ పార్టీ కార్యాలయంలో సోమవారం పట్టణానికి చెందిన 6వ వార్డు పరిధిలోని సుమారు 150 మంది యువకులు పార్టీలో చేరగా.. వారికి ఆయన కండువాలు వేసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ 6వ వార్డుకు చెందిన పార్టీ అభిమానులు కొళ్లపూడి ఏడుకొండలు, భార్గవ్, సుబ్రహ్మణ్యం, శ్రీనివాసులు ఆధ్వర్యంలో వారి స్నేహితులు, బంధువులు యువతను పార్టీ వైపు తీసుకురావడం సంతోషంగా ఉందన్నారు. అనంతరం వారిని


పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్

అభినందనలతో ముంచెత్తారు. కార్యక్రమంలో ఎంపీపీ బూదూరు గురవయ్య, పట్టణ అధ్యక్షుడు బొమ్మిడి శ్రీనివాసులు, యువజన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొండూరు సునీల్‌రెడ్డి, 24 సొసైటీ అధ్యక్షులు అట్ల శ్రీనివాసులురెడ్డి, మైనారిటీ రాష్ట్ర అధికార ప్రతినిధి మగ్దూం, కోదండరామస్వామి ఆలయ చైర్మన్ తాళ్లూరు శ్రీనివాసులు, బట్టా గోపీయాదవ్, కాంద్రా నారాయణరెడ్డి, చంద్రమోహన్ యాదవ్, కోదండయ్య పాల్గొన్నారు.

మెట్రో నగరాలకు దీటుగా తిరుపతి అభివృద్ధి

- తిరుపతిని మరింతగా అభివృద్ధి చేసే అవకాశం ఇవ్వండి
- ఆత్మీయ సమావేశంలో డిప్యూటీ మేయర్ భూమన అభినయ్‌రెడ్డి

తిరుపతి మంగళం : దేశంలోని పెద్దపెద్ద మెట్రో నగరాలతో పోటీ పడేలా తిరుపతిని అభివృద్ధి చేశానని డిప్యూటీ మేయర్, తిరుపతి నియోజకవర్గ సమన్వయకర్త భూమన అభినయ్‌రెడ్డి తెలిపారు. గతంలో ఎప్పుడూ జరగనంతగా తిరుపతి నగరంలో అభివృద్ధి చేసి రూపురేఖలే మార్చానని చెప్పారు. తిరుపతి 16వ డివిజన్ రైతు బజార్, జీవకోన వంటి ప్రాంతాల్లో సోమవారం స్థానిక ప్రజలతో భూమన అభినయ్‌రెడ్డి ఆత్మీయ సమావేశాలు నిర్వహించారు. ఆత్మీయ సమావేశాల్లో స్థానిక ప్రజలు అభినయ్‌కు పుష్పాలతో ఘనంగా స్వాగతం పలికారు. తిరుపతి రూపురేఖలు మార్చిన అభినయ్‌కే మా మద్దతు అంటూ నినదించారు. ప్రపంచ రాజకీయ చరిత్రలోనే ఇంతవరకు ఏ నాయకుడు అందించలేని విధంగా రూ.3.4 లక్షల కోట్లను సంక్షేమ పథకాల ద్వారా నేరుగా ప్రజల ఖాతాల్లోకి వేసిన ఏకైక నాయకుడు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అని, అలాంటి నాయకుడిని తిరిగి ముఖ్యమంత్రిగా చేసుకుందామని అభినయ్ పిలుపునిచ్చారు. జగనన్న అధికారంలో ఉంటే ప్రతి పేదవాడు గుండెపై చెయ్యి వేసుకుని ధైర్యం జీవించగలడన్నారు. తిరుపతిలో పుట్టి పెరిగిన వ్యక్తిగా తనకు ఈ ప్రాంతం మీద ఎంతో మమకారం


ఆత్మీయ సమావేశంలో ప్రజలకు నమస్కరిస్తున్న అభినయ్‌రెడ్డి

ఉందని, ఈ కారణం ఈ సారి వైఎస్సార్‌సీపీని గెలిపిస్తే తిరుపతిని మరింత అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. దశాబ్దాల కాలంగా పరిష్కారం కాని 22ఏని రద్దు చేయించినట్లు గుర్తుచేశారు. తిరుపతిలో నివాస స్థలాలకు చట్టబద్ధత కల్పించామని చెప్పారు. దేశంలోనే మరెక్కడా జరగనంత అభివృద్ధి తిరుపతిలో జరిగిందన్నారు. 18 మాస్టర్ ప్లాన్ రోడ్లు, ఫ్రీ లెఫ్ట్‌లు, స్లిప్ వేలు వేశామని, మరో 12 రోడ్లు వేసేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని పేర్కొన్నారు. రూ.14 కోట్లు వెచ్చించి, తిరుపతి నగరాన్ని నేర రహిత నగరంగా తీర్చిదిద్దుతామని ఆయన హామీ ఇచ్చారు. కులాలను చూసి కాకుండా అభివృద్ధిని చూసి ఓట్లు వేయాలని అభ్యర్థించారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌కు ఓట్లు వేస్తే సంక్షేమ పథకాలు రద్దు చేస్తారని, ప్రజలను కష్టాలు పాలుచేయడం తప్ప వారికి మేలు చేయడం చరిత్రలోనే లేదన్నారు.

ఉచిత విద్యకు దరఖాస్తుల ఆహ్వానం

తిరుపతి అర్బన్: ఉచిత నిర్బంధ విద్యాహక్కు చట్టం 2009 ప్రకారం అన్ని ప్రైవేటు, ఎయిడెట్ స్కూల్స్‌లో 25 శాతం సీట్లు పేదలకు ఉచితంగా ఇవ్వాలని డీఈఓ వీ.శేఖర్ తెలిపారు. సోమవారం ఆయన కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో మాట్లాడుతూ 2024–25 సంవత్సరం నుంచి ఒకటో తరగతిలో చేరనున్న బడుగు, బలహీనవర్గాల పిల్లలకు ఉచితంగా సీట్లు ఇవ్వాలని స్పష్టం చేశారు. అనాథ పిల్లలు, హెచ్‌ఐవీ బాధిత పిల్లలు, దివ్యాంగుల పిల్లలకు 5 శాతం, ఎస్సీలకు 10 శాతం, ఎస్టీలకు 4శాతం, బీసీ, మైనారిటీ, పేదలైన ఓసీలకు 6శాతం సీట్లు కేటాయించనున్నట్లు పేర్కొన్నారు. అయితే 2018 ఏప్రిల్ 2వ తేదీ నుంచి 2019 మార్చి వరకు జన్మించిన పిల్లలు ఒకటో తరగతిలో చేర్చడానికి అర్హులన్నారు. వారికి మాత్రమే ఈ పథకం వర్తిస్తుందని స్పష్టం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో నివాసముంటున్న పిల్లల కుటుంబాలకు వార్షిక ఆదాయం రూ.1,20,000, పట్టణ ప్రాంతాల పిల్లలకు రూ.1,40,000 మించకుండా ఉండాలన్నారు. ఆ సచివాలయం, మండల విద్యాశాఖ కార్యాలయంలో ఈనెల 5వ తేదీ నుంచి 25వ తేదీలోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు నమోదు చేసుకోవాలని సూచించారు. సాంకేతిక సమస్యల పరిష్కారం కోసం టోల్ ఫ్రీ, హెల్ప్‌లైన్ నం.14417లో సంప్రదించవచ్చని పేర్కొన్నారు.


శేఖర్, డీఈఓ

తొట్టంబేడులో చోరీ

శ్రీకాళహస్తి: తొట్టంబేడు మండలం పరిధిలోని రాజీవ్‌నగర్ కాలనీలోని ఓ మహిళ ఇంట్లో దొంగలు పడి బంగారు చైన్, నగదు అపహరించుకెళ్లిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. తొట్టంబేడు ఎస్ఐ రాఘవేంద్ర కథనం.. రాజీవ్‌నగర్ కాలనీకి చెందిన లలిత రేణిగుంట సమీపంలోని ఓ పరిశ్రమలో పనిచేస్తోంది. గత వారం రోజులుగా తమ తల్లిగారి ఊరైన పెద్ద కన్నలి నుంచి విధులకు హాజరవుతోంది. సోమవారం ఇంటికి వచ్చిన ఆమె ఇంటి తలుపులు తీసి ఉండడంతో కంగారుపడి ఇంట్లో వెళ్లి చూడగా బీరువాలో దాచిన ఓ బంగారు చైన్, రూ.20 వేల నగదు కనిపించలేదు. దీనిపై తొట్టంబేడు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఆ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

పేకాట రాయుళ్లపై కేసు

శ్రీకాళహస్తి : పేకాట ఆడుతున్న నలుగురు వ్యక్తులపై కేసు నమోదు చేసిన ఘటన తొట్టంబేడు మండలం, పూడి ఎస్సీ కాలనీ పరిధిలో సోమవారం చోటు చేసుకుంది. పూడి ఎస్సీ కాలనీ సమీపంలో పేకాట ఆడుతున్నట్లు సమాచారం అందడంతో ఎస్ఐ తన సిబ్బందితో కలిసి దాడి చేశారు. ఈ క్రమంలో నలుగురు వ్యక్తులను గుర్తించి వారి నుంచి రూ. 2,250 స్వాధీనం చేసుకున్నారు. తర్వాత వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

హోరాహోరీగా టీటీడీ ఉద్యోగుల క్రీడాపోటీలు

తిరుపతి(అలిపిరి): తిరుపతి టీటీడీ పరిపాలనా భవనం వెనుకవైపున పరేడ్ గ్రౌండ్‌లో టీటీడీ ఉద్యోగుల క్రీడాపోటీలు హోరాహోరీగా జరుగుతున్నాయి. సోమవారం జరిగిన కబడ్డీ పోటీల్లో చిరంజీవి జట్టు విజయం సాధించగా.. తులసీధామరెడ్డి జట్టు రన్నరప్‌గా నిలిచింది. సీనియర్ అధికారుల బాల్ బ్యాడ్మింటన్ పోటీల్లో సురేంద్ర జట్టు విజయం సాధించగా, వెంకటస్వామి జట్టు రన్నరప్‌గా నిలిచింది. 45 ఏళ్ల లోపు మహిళల పాసింగ్ ది లగేజ్ పోటీల్లో మునిలత జట్టు విజయం సాధించగా, అనురాధ జట్టు రన్నరప్‌గా నిలిచింది. క్యారమ్స్ మహిళల సింగిల్స్ పోటీల్లో రాజేశ్వరి విజయం సాధించగా, వసుధ రన్నర్‌గా నిలిచారు. క్యారమ్స్ మహిళల డబుల్స్ పోటీల్లో రాధిక, శశికళ జట్టు విజయం సాధించగా, మల్లీశ్వరి, విజయ జట్టు రన్నరప్‌గా నిలిచారు.



పోటీల్లో తలపడుతున్న మహిళా ఉద్యోగులు, పోటీల్లో తలపడుతున్న ఉద్యోగులు

సాక్షి క్లాసిఫైడ్స్

Education

■ Single Sitting : 10th, Inter, BA, B.Com, B.Sc, BED, BPED, UGDPED, BBA, MBA, DMLT, BMLT, B.Tech, NURSING ITI, Pharmacy, LLB, Phd : 81435 83986

DIRECT FINAL YEAR
■ Last Chance: 10th, Inter, Direct Degree (Disc), BA, B.Com, B.Sc, BBA, BCA, BMLT, DMLT, B.Tech, Diploma, MA, M.Com, M.Sc, MBA, MCA Regular/lateral entry.9381287629

■ Direct Final Year : BA/ B.Com/ B.Sc/ BBA / BCA / Diploma / B.Tech / M.Tech / MBA / MCA / MA / M.Sc. Contact: 99481 59688, 86880 12330.

DISTANCE EDUCATION
■ One Sitting/Regular 10th Inter NIOS APOSS Degree, PG SVU Nagarjuna University Guidelines for B.Tech Failed Students NICC, Tirupati, 9392578108, 9182754522

Real Estate

FLATS FOR SALE
■ Radhe Shyam Residency Flat No.124, 3 BHK, North Facing, 1st Floor, Karakambadi Road, Tirupati, Cell: 94419 80827.

PLOT FOR SALE
■ మా వద్ద తుడాApproved Open Plots& Farm Lands in ... Free Site Visit Call Us:9396229505.

■ 450 ఎకరాల తిరుమల తిరుపతి దేవస్థాన ఉద్యోగుల ఇళ్ళ స్థలాల పక్కన అయోధ్య టౌన్ షిప్‌లో, తిరుపతి IIT దగ్గర ఫైనల్ అప్రూవ్ ప్లాట్లు కలవు. డైరెక్ట్ ఓనర్ ✆ 9502774175, 7995992114.

Services

బంగారం కొనబడును
■ బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) (100% జెన్యూన్) ✆ 90009 92521

Wanted

■ ప్రముఖ Govt(R) Co. కి మండలాల వారిగా పనిచేయుటకు ఆఫీస్ అసిస్టెంట్స్, మేనేజర్స్ కావలెను. అ:10th-డిగ్రీ, జీ:22,000 - 30,000, ట్రైనింగ్ ఇవ్వబడును. 8008830057.

■ శ్రీకాళహస్తి ఫ్రైడ్ రైస్ సెంటర్ నందు పనిచేయుటకు ఫ్రైడ్ రైస్, చైనీస్ ఐటమ్స్, దమ్ బిర్యాని చేయుటకు మాస్టర్ కావలెను. సంప్ర: 9398833920.

■ ప్రముఖ సంస్థ, తిరుపతిలో పనిచేయుటకు మహిళలు కావలెను. Qul: Inter/Any Degree, జీ:10 to 15 వేలు, సంప్ర: 9030014492, 9346960329.

■ తిరుపతిలో ప్రముఖ కన్‌స్ట్రక్షన్ కంపెనీకి Junior Accountent, Marketing మేనేజర్స్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, Tele Callers, డాక్యుమెంట్ రైటర్స్ కావలెను. ✆ 9741163131, 9676329827.

■ తిరుపతి ప్రముఖ మాల్టీమోని నందు పనిచేయుటకు అనుభవం కలిగిన మహిళలు కావలెను. జీ:12,000 - 15,000, Data Entry & Service కావలెను. 93921 86622, 9866777810.

■ ప్రముఖ కంపెనీలో వర్క్ ఫ్రమ్ హోం ఫ్రీ/పు కావలెను. జీతం : 15-25 వేలు. మీ పేరు, అడ్రస్ కాల్ / వాట్సప్ చేయగలరు. సంప్ర. 95027 12418, 90806 12463.

■ తిరుపతి పరిసర ప్రాంతాలలో పనిచేయుటకు సెక్యూరిటీ ఫీల్డ్ ఆఫీసర్స్ మరియు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. సంప్ర: 7207788006, 8328001171.

■ AMAZONలో పనిచేయుటకు డెలివరీ బాయ్స్ కావలెను. పాకాల, పెనుమూరు లోకల్ వారికి ప్రాధాన్యత, జీతం 12,000-21000+ ఇన్సూరెన్స్. PENNA DELIVERY SERVICES సంప్ర: 9840008789, 9000800882, 9840222519

■ శ్రీవిద్యాశ్రీEdu.Services, తిరుపతి ఆఫీస్‌లో పని చేయుటకు అనుభవం గల లేడీ టెలికాలర్స్ కావలెను. Qlf: Any Degree / MBA. Salary : 10k+Inc.Cont: 90149 45566, 80193 39777.

■ తిరుపతిలోని శ్రీమంతుల ఇళ్లలో పని చేయుటకు ఆడ/మగవారు 24/7 వర్క్ చేయుటకు కావలెను. జీ: 16000/- - 20000/- ఫ్రీ రూం+ భోజనం. సంప్ర: 8125039174, 8125039175

■ గూడూరు నందు పని చేయుటకు కంప్యూటర్ ఆపరేటర్-1, సూపర్‌వైజర్స్-2, టెక్నీషియన్స్-2, స్టోర్‌కీపర్-1 కావలెను. వివరములకు సంప్రదించండి. 70138 48845.

■ ... కాడ VIP ఇంట్లో పెద్దవాళ్ళని చూసుకోవడానికి ... RMP & డ్రాక్స్ కావలెను. జీ: 15000-40000, ఫ్రీ రూమ్ + భోజనం, HYD. ఫోన్. 8817512185.

■ మీ ఇంటి వద్దనే వుండి మీ మొబైల్ ద్వారా మా కంపెనీ యొక్క Message పంపుతూ వారానికి 3500/- సంపాదించుకోండి. వాట్సాప్ చేయండి. సంప్ర. 9573833520, 89197 39694.

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని పెంపొందిన పెద్ద ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే రేటు వైఖరి చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంకు అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

వాణిజ్య ప్రకటనలు రూ. 375/- ప్రతి ప్రకటనపై అదనపు లైనుకు రూ. 90/- G.S.T 5% అదనం
CONTACT : 9440166091, 9951602970